కుర్తాళ పీఠం

ఆదిపరాశక్తి

## శ్రీ వారాహీ సమేత

# శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి మందిరము

పీఠాధిపతులు : జగద్గురువులు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారు

రోడ్ నెం: 1, శ్రీరామకృష్ణాపురం, కొత్తపేట, హైదరాబాద్-102.

శ్లో॥ యాదేవీ సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థితా । నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః ॥



శ్రీవారాహీ దేవి





శ్రీ కాలభైరవ స్వామి



జగద్గురువులు
శ్రీ మౌనస్వామి



జగద్గురువులు
శ్రీశ్రీశ్రీ
సిద్ధేశ్వరానందభారతీ
మహాస్వామి వారు

కుర్తాళ శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు, మహిమాన్విత యోగి, నడిచేదైవం,
పరమహంస పరివ్రాజకాచార్యులు, జగద్గురువులు
**శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామివారి దివ్యాశీస్సులతో**

# శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవ ఆహ్వానము

**తేది: 03.10.2024 నుండి 12.10.2024 వరకు**

శ్రీ వల్లూరు శివకోటేశ్వర రాజు
ధర్మాధికారి

శ్రీ మునిపల్లె శ్రీనివాస్
సెక్రెటరి 89777 88055

కుర్తాళ పీఠం 9010105799, 89777 88066

# శ్రీ దేవీ శరన్నవరాత్రులలో

## 3.10.2024 గురువారం నుండి 12.10.2024 శనివారం వరకు

## ప్రతిరోజు జరుగు కార్యక్రమములు

ఉ॥ 06.00 గం॥లకు : మంగళ వాయిద్యములు
ఉ॥ 06.30 ని॥లకు : శ్రీ వారాహీ సమేత ప్రత్యంగిరా పరమేశ్వరి దేవికి విశేష అభిషేకములు
ఉ॥ 10.30 ని॥లకు : మహిళలచే శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన, సువాసినీ పూజ
మ॥ 12.00 గం॥లకు : ప్రసాద వితరణ
సా॥ 05.30 ని॥లకు : విశేష అలంకరణ దర్శనము, అర్చనలు, శ్రీ లలితా, శ్రీ విష్ణు, శ్రీ సౌందర్యలహరి, శ్రీ హనుమాన్ చాలీసా పారాయణలు, భక్తి సంగీతం
రా॥ 08.00 గం॥లకు : మహానక్షత్ర హారతులు – ప్రసాద వితరణ

## నవరాత్రులలో అతి శక్తిమంతమైన విశేష హోమములు

ప్రతిరోజు సా॥ 5.30ని॥లకు భక్తుల గోత్రనామములతో శ్రీ లక్ష్మీగణపతి, శ్రీ సిద్ధగురువు, శ్రీ కాలభైరవ, శ్రీ బగళాముఖి, శ్రీ వారాహీ ప్రత్యంగిరా సహిత శ్రీ రుద్ర హోమము జరుగును

**రూ.3,516/-**
9 రోజులకు కలిపి

## నవరాత్రులలో విశేష అభిషేకము

ప్రతిరోజు ఉ॥ 6.30ని॥లకు 18 రకముల ద్రవ్యములతో విశేష అభిషేకము జరుగును

**రూ.2,516/-**
9 రోజులకు కలిపి

## నవరాత్రులలో అన్నప్రసాద సేవ, విశేష అలంకరణ సేవ

నవరాత్రులలో ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం అన్నప్రసాద సేవ జరుగును మరియు విశేష పుష్పాలంకరణ సేవ జరుగును భక్తులు విరాళములు అందించి సహకరించి అమ్మవారి అనుగ్రహము పొందగలరు

**ప్రతిరోజు భక్తులు చేసుకొనే ప్రయోజన హోమములు యధావిధిగా జరుగును**

జగద్గురువుల దివ్యాశీస్సులతో శ్రీ క్రోధినామ సం॥లో జరుగు శ్రీ దేవీ శరన్నవరాత్రులలో భక్తులందరు పాల్గొని, పరివార సమేత శ్రీ ప్రత్యంగిరాపరమేశ్వరీ దేవి అనుగ్రహమును. జగద్గురువులు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామివారి అనుగ్రహమును పొందగలరని ప్రార్థన.

శ్రీ వల్లూరు శివకోటేశ్వర రాజు ధర్మాధికారి శ్రీ మునిపల్లె శ్రీనివాస్ సెక్రెటరి 89777 88055
కుర్తాళ పీఠం 9010105799, 89777 88066
official website: www.pratyangiratemple.com



అత్యంత ప్రాచీన, అతి శక్తిమంతమైన శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి ఆదిపరాశక్తి యొక్క ప్రత్యేక రూపం. వేల తలలతో, వందల బాహువులతో, మూడు కన్నులతో ఎర్రని మాలలు, ఎర్రని వస్త్రములు, అనేక భూషణములతో అలంకరించబడిన మహాశక్తి ప్రత్యంగిర.

శ్రీప్రత్యంగిరా సాధన గురించి అధర్వణ వేదంలో విద్యున్మయ మూర్తిగా, శత్రు సంహారిణిగా, సర్వరోగములను, సమస్త పీడలను నివారించే మహాశక్తి స్వరూపిణిగా పేర్కొనబడినది. వేదంలో మాత్రం పరకృత్యా నాశని, శత్రు సంహారిణి, రోగ నివారిణియైన మహాశక్తిగా అభివర్ణితమైనది.

ఈ దేవతను పూజించిన సాధకులకు, శత్రువులు ఎంతటి ప్రయోగముచేసినా దానిని నివారింపచేయుటయే కాక, ఆ ప్రయోగము తిరిగి సాధకుని శత్రువు పైకి పంపించే శక్తి కలుగుతుంది. ఈ దేవత శత్రు సంహారిణి మాత్రమే కాక అనంతమైన ఐశ్వర్యాన్ని కూడ ప్రసాదిస్తుంది. ఒక ప్రత్యంగిరా మంత్రం-సుదర్శనాస్త్ర మంత్ర సంపుటితమైనది మంత్ర శాస్త్రంలో ఉన్నది.

జగద్గురువులు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారు నిర్మించి ప్రతిష్ఠించిన ఆదిపరాశక్తి శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరీ మందిరములో, శ్రీ వారాహీ దేవి,
శ్రీ రాధాకృష్ణులు, శ్రీ నాగేంద్రుడు, శ్రీ దశమహావిద్యా దేవతలు, శ్రీ విఘ్నేశ్వరుడు, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి,
శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ దత్తాత్రేయస్వామి,
శ్రీసాయిబాబా, శ్రీ అయ్యప్పస్వామి, శ్రీ కాలభైరవస్వామి,
శ్రీ మహాసరస్వతి, తదితర దేవతామూర్తులు ప్రతినిత్యము పూజలందుకుంటూ భక్తులను అనుగ్రహిస్తున్నారు.

ఈ మందిరములో గత 18సం॥లు గా వేలాది భక్తులు తమ సంకల్ప కార్యసిద్ధికై ప్రతినిత్యం హోమములు చేసుకుంటున్నారు, అమ్మవారి మహిమలవలన సత్ఫలితమును పొందుతున్నారు.

**ఓం రాధా భక్తాయ విద్మహే । కాళీ సిద్ధాయ ధీమహి । తన్నః సిద్ధేశ్వరః ప్రచోదయాత్ ॥**

# శ్రీ దేవీ శరన్నవరాత్రులలో

# అమ్మవారి అవతార / అలంకరణ దర్శనములు

**3.10.2024 గురువారం నుండి 12.10.2024 శనివారం వరకు**

శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి
3.10.2024

శ్రీ మహిషాసురమర్దినీ దేవి
11.10.2024

శ్రీ గాయత్రీ దేవి
4.10.2024







శ్రీ దుర్గా దేవి
10.10.2024

శ్రీ అన్నపూర్ణా దేవి
5.10.2024











శ్రీ రాజరాజేశ్వరీ దేవి
12.10.2024

శ్రీ లలితాత్రిపుర
సుందరీ దేవి
9.10.2024

శ్రీ మహాలక్ష్మీ దేవి
6.10.2024





శ్రీ మహాసరస్వతీ దేవి
8.10.2024

శ్రీ మహాచండీ దేవి
7.10.2024

ఓం కరాళవదనాయ విద్మహే । జ్వాలా జిహ్వాయ ధీమహి । తన్నః ప్రత్యంగిరా ప్రచోదయాత్ ॥